# DEEPA JEWELLERS LIMITED

(Formerly known as Deepa Jewellers Private Limited)
Reg. Off. Add: Ground Floor & First Floor, Door No. 3-6-343 & 344, Basheerbagh, Himayathnagar, Hyderabad - 500 029. Telangana
CIN: U74999TG2016PLC109435

Date: 29.09.2026

To,
**BSE Limited**
Department of Corporate Services
Pheroze Jeejeebhoy Towers, Dalal Street,
Mumbai –400001
**BSE Scrip Code: 544903**

To,
**National Stock Exchange of India Limited**
Exchange Plaza, 5th Floor,
Plot No. C/1, G Block,
Bandra-Kurla Complex, Mumbai – 400051

**NSE Symbol: DEEPA**

Dear Sir / Ma'am,

**Sub: Submission of Newspaper Advertisement of Un-audited Financial Results for the quarter ended June 30, 2026**

Dear Sir / Ma'am,

This is to inform you that pursuant to the provisions of Regulation 47 and other applicable provisions of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 ("SEBI LODR") as amended, the Un-audited Financial Results of Deepa Jewellers Limited (Formerly known as 'Deepa Jewellers Private Limited') ("the Company"), for the quarter ended June 30, 2026, has been published in all the editions of "Financial Express" in English Newspaper and in Hyderabad edition of "Nava Telangana" in Telugu Newspaper on September 29, 2026.

The copies of the newspaper advertisements are enclosed herewith for reference. This information is being made available on the website of the Company at www.deepajewel.com

We request you to kindly acknowledge and take the above on record.

Thanking You,

**For Deepa Jewellers Limited**

Vandana Modani
Digitally signed by Vandana Modani
Date: 2026.09.29 16:47:51 +05'30'

**Vandana Modani**
**Company Secretary and Compliance Officer**
**M. No.: A53323**

*Encl: As above*

## టీజీ సేఫ్ డ్రగ్స్ విభాగం డైరెక్టర్‌గా జి.రామ్‌ధన్ నియామకం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ స్టాండర్డ్ అథారిటీ ఫర్ సేఫ్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ (డ్రగ్స్)(టీజీ ఎస్ఏఎఫ్ఈ) (డ్రగ్స్) విభాగం జాయింట్ డైరెక్టర్ జి. రామ్‌ధన్ పదోన్నతి పొంది డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఆయన సోమవారం డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ తర్వాత (డ్రగ్స్) విభాగం డైరెక్టర్ పదవిని తెలంగాణ ప్రజా ప్రభుత్వం తిరిగి ఏర్పాటు చేసింది.ప్రభుత్వం ఈ పదవిని తిరిగి ఏర్పాటు చేసిన తర్వాత, టీజీ సేఫ్ డ్రగ్స్ విభాగం డైరెక్టర్ పదవికి నియమితులైన మొదటి అధికారి రామ్‌ధన్‌నే.

## రైల్వే ఉద్యోగులకు భద్రతా అవార్డులు

### ప్రదానం చేసిన జీఎం శ్రీవాస్తవ

నవతెలంగాణ-హైదరాబాద్

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సోమవారం సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో జోన్ వ్యాప్తంగా రైలు కార్యకలాపాల భద్రతపై సమీక్షా సమావేశం నిర్వహించారు. దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, వివిధ శాఖల ప్రధాన అధిపతులతో కలిసి పాల్గొన్నారు. సికింద్రాబాద్, హైదరాబాద్ ,నాందేడ్ మూడు డివిజన్ల డివిజనల్ రైల్వే మేనేజర్లు ఇందులో పాల్గొన్నారు. సికింద్రాబాద్, హైదరాబాద్ , నాందేడ్ డివిజన్లకు చెందిన వివిధ భద్రతా విభాగాలకు చెందిన ఎనిమిది మంది ఉద్యోగులకు "ఎంప్లాయి ఆఫ్ ది మంత్" అవార్డులను ప్రదానం చేశారు. వీరు తమ విధుల్లో ఆదర్శంగా ఉన్నారని శ్రీవాస్తవ చెప్పారు. అవార్డు గ్రహీతలలో ఒక సీనియర్ సెక్షన్ ఇంజినీర్ (సిగ్నల్ ), ఇద్దరు లోకో పైలట్లు, ఒక అసిస్టెంట్ లోకో పైలట్, ఒక ట్రాక్ మెయింటెయినర్, ఒక టెక్నీషియన్, ఒక ట్రైన్ మేనేజర్లతోపాటు మరో స్టేషన్ మాస్టర్ ఉన్నారని చెప్పారు. జనరల్ మేనేజర్ అవార్డు గ్రహీతలను అభినందించి, అంకితభావంతో తమ విధులను నిర్వర్తించినందుకు ప్రశంసించారు.

## మంత్రి పొంగులేటిపై ఈడీ సోదాల వివరాలు వెల్లడించాలి

### బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నివాసం, కార్యాలయాలతోపాటు సంబంధిత ప్రాంతాల్లో 2024 సెప్టెంబర్ 27, 28 తేదీల్లో ఈడీ నిర్వహించిన సోదాలు, అనంతరం కొనసాగిన దర్యాప్తు వివరాలను వెల్లడించాలని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ బషీర్‌బాగ్‌లోని ఈడీ కార్యాలయానికి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, బీఆర్ఎస్‌వీ, బీఆర్ఎస్‌వై ఆధ్వర్యంలో వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్ రెడ్డి, ఎమ్మెల్యేలు వివేకానంద్ గౌడ్, సంజయ్, పార్టీ నాయకులు తలసాని సాయి, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తోపాటు పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈడీ కార్యాలయంలోకి వెళ్లి అధికారులకు వారు వినతిపత్రం అందించేందుకు ప్రయత్నించిన నాయకులను పోలీసులు తొలుత అడ్డుకున్నారు. దీంతో వారు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు అనుమతించడంతో ఈడీ డిప్యూటీ డైరెక్టర్ స్వాతిని కలిసి వినతిపత్రం అందజేశారు.